
బ్రహ్మ జ్ఞానావళీ మాల - భావార్థముతో -

శ్రీరస్తు శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

బ్రహ్మ జ్ఞానావలీ మాలా - భావార్థముతో -

01. సకృచ్ఛ్రవణమాత్రేణ బ్రహ్మజ్ఞానం యతో భవేత్।
బ్రహ్మజ్ఞానావలీమాలా సర్వేషాం మోక్షసిద్ధయే॥

ఒకసారి వినినంతనే బ్రహ్మజ్ఞానమును కలిగించు బ్రహ్మజ్ఞానావలీమాలా అను కృతిని అందరికీ మోక్షము (ముక్తిని కోరుకునేవారు ఒకే స్థితిని పొందేందుకు వీటిని ధ్యానించమని..) సిద్ధించుటకై రచించుచున్నాను. (శ్రీ శంకరాచార్య).

02. అసంగోఽహం అసంగోఽహం అసంగోఽహం పునః పునః।
సచ్చిదానందరూపోఽహం అహమేవాహమవ్యయః॥

నేను ఏ సంబంధము లేనివాడను. నేను సచ్చిదానందరూపుడను. నేను నేనే. నాశము లేనివాడను.

- - - --- - - -

03. నిత్యశుద్ధవిముక్తోఽహం నిరాకారోఽహమవ్యయః।
భూమానందస్వరూపోఽహం అహమేవాహమవ్యయః॥

నేను నిత్యము శుద్ధుడను. ఎల్లప్పుడు ముక్తుడను. ఆకారము లేని వాడను. నేను నాశము లేనివాడను. అంతటా వ్యాపించిన వాడను. ఆనంద స్వరూపుడను. నేను నేనే. నాశము లేని వాడను.

- - - --- - - -

04. నిత్యోఽహం నిరవద్యోఽహం నిరాకారోఽహ (ముచ్యతే)మచ్యుతః।
పరమానందరూపోఽహం అహమేవాహమవ్యయః॥

నేను నిత్యుడను. పాపము లేని వాడను. ఆకారరహితుడను. పతనం చెందని వాడను. నేను పరమానంద స్వరూపుడను. నేను నేనే. నాశము లేని వాడను.

- - - --- - - -

05. శుద్ధచైతన్యరూపోఽహం ఆత్మారామోఽహమేవచ।
అఖండానందరూపోఽహం అహమేవాహమవ్యయః॥

నేను శుద్ధచైతన్య స్వరూపుడను. నేనే ఆత్మానందము కలవాడను కూడ. అఖండమైన ఆనందరూపుడను నేను. నేను నేనే. నాశము లేనివాడను.

- - - --- - - -

06. ప్రత్యక్‌చైతన్యరూపోఽహం శాంతోఽహం ప్రకృతేః పరః।
శాశ్వతానందరూపోఽహం అహమేవాహమవ్యయః॥

నేను ప్రత్యక్ చైతన్య రూపుడను. శాంతుడను నేను. ప్రకృతికి అతీతమైన వాడను. శాశ్వతమైన ఆనందరూపుడను నేను. నేను నేనే. నాశము లేని వాడను.

- - - --- - - -

07. తత్త్వాతీతః పరాత్మాహం మధ్యాతీతః పరః శివః।
మాయాతీతః పరంజ్యోతిః అహమేవాహమవ్యయః॥

తత్త్వములకు అతీతమైన పరమాత్మను నేను. మధ్యావష్ఠ (శరీరము)కు అతీతమైన పరమేశ్వరుడను. మాయాతీతుడను. పరంజ్యోతిని నేను. నేను నేనే. నాశము లేని వాడను.

- - - --- - - -

08. నానారూపవ్యతీతోఽహం చిదాకారోఽహమచ్యుతః।
సుఖరూపస్వరూపోఽహం అహమేవాహమవ్యయః॥

నానా రూపములకు అతీతుడను నేను. చిదాకారుడను నేను. చ్యుతిలేని వాడను. సుఖరూప స్వరూపుడను. నేను నేనే. నాశము లేనివాడను.

- - - --- - - -

09. మాయాతత్కార్యదేహాది మమ నాస్త్యేవ సర్వదా।
స్వప్రకాశైకరూపోఽహం అహమేవాహమవ్యయః॥

మాయ, దాని కార్యములైన శరీరాదులు నాకు ఎప్పుడు లేనే లేవు. నేను స్వయం ప్రకాశరూపుడను. నేను నేనే. నాశము లేని వాడను.

- - - --- - - -

10. గుణత్రయవ్యతీతోఽహం బ్రహ్మాదీనాం చ సాక్ష్యహమ్।
అనంతానం(త)దరూపోఽహం అహమేవాహమవ్యయః॥

సత్త్వరజస్తమో గుణములకు అతీతుడను నేను. నేను బ్రహ్మ మొదలైన వారికి సాక్షిని. అనంతమైన ఆనందరూపుడను నేను. నేను నేనే. నాశము లేని వాడను.

- - - --- - - -

11. అంతః జ్యోతి(అంతర్యామి) స్వరూపోఽహం
కూటస్థః సర్వగోఽస్మ్యహమ్।
సర్వసాక్షి(పరమాత్మ) స్వరూపోఽహం
అహమేవాహమవ్యయః॥

నేను అన్నిటిలోనూ ఉన్నవాడను. కూటస్థుడను. అన్ని చోట్లకు పోవువాడను. పరమాత్మ స్వరూపుడను. నేను నేనే. నేను అవ్యయుడను.(నాశము లేని వాడను.)

- - - --- - - -

12. నిష్కలోఽహం నిష్క్రియోఽహం సర్వాత్మా అద్యః సనాతనః।
అపరోక్షస్వరూపోఽహమ్ అహమేవాహమవ్యయః॥

నేను భాగాలు లేకుండా ఉన్నాను. నేను చర్య లేనివాడిని. అందరికి నేనే. నేనే ఆదిమానవుడిని. నేనే ప్రాచీనుడిని. శాశ్వతుడిని. నేను ప్రత్యక్షంగా గ్రహించిన స్వయాన్ని. నేనే స్వయంగా, నాశనం చేయలేని మరియు మార్పులేని వాడిని.

13. ద్వందాదిసాక్షిరూపోఽహం అచలోఽహం సనాతనః।
సర్వసాక్షిస్వరూపోఽహం అహమేవాహమవ్యయః॥

సుఖ దుఃఖములు మొదలైన ద్వందములకు సాక్షిని నేను. చలించని వాడను నేను. సనాతనుడను. అన్నిటికీ సాక్షి యైనవాడను నేను. నేను నేనే. నాశము లేని వాడను.

- - - --- - - -

14. ప్రజ్ఞానఘన ఏవాహం విజ్ఞానఘన ఏవ చ।
అకర్తాహం అభోక్తాహం అహమేవాహమవ్యయః॥

నేను ప్రజ్ఞానము మూర్తీభవించిన వాడను. విజ్ఞాన స్వరూపుడను కూడా నేనే. కర్త మరియు భోక్త కాని వాడను నేను. నేను నేనే. నాశము లేని వాడను.

- - - --- - - -

15. నిరాధారస్వరూపోఽహం సర్వాధారోఽహమేవచ।
ఆప్తకామస్వరూపోఽహం అహమేవాహమవ్యయః॥

నేను నిరాధార స్వరూపుడను. సర్వాధారుడను నేనే. కోరికలు తీరిన వాడను. నేను నేనే. నాశము లేని వాడను.

- - - --- - - -

16. తాపత్రయవినిర్ముక్తః దేహత్రయవిలక్షణః।
అవస్తా(స్థా)త్రయసాక్ష్యస్మి అహమేవాహమవ్యయః॥

తాపత్రయము విడచినవాడను. మూడు దేహములకంటే విలక్షణ మైనవాడను. మూడు అవస్థలకు సాక్షిని నేను. నేను నేనే. నాశము లేని వాడను (నేను అవ్యయుడను).

- - - --- - - -

17. దృగ్దృశ్యౌ ద్వౌ పదార్థౌ స్తః పరస్పరవిలక్షణౌ।
దృగ్బ్రహ్మ దృశ్యం మాయేతి సర్వవేదాన్తడిండిమః॥

చూచువాడు, చూడబడునది అని రెండు పరస్పర విలక్షణమైన పదార్థములు కలవు. చూచువాడు బ్రహ్మ. చూడబడునది మాయ అనునది వేదాంతభేరీ నినాదము.

- - - --- - - -

18. అహం సాక్షీతి యో విద్యాద్ వివిచ్యైవం పునః పునః।
స ఏవముక్తస్సవిద్వాన్ ఇతి వేదాన్తడిండిమః॥

మరల మరల వివేచించి నేనే సాక్షిని అని తెలుసుకొనువాడు ముక్తుడగును. అతడే విద్వాంసుడని వేదాంతభేరీ నినాదము.

- - - --- - - -

19. ఘటకుడ్యాదికం సర్వం మృత్తికామాత్రమేవ చ।
తద్వద్ బ్రహ్మ జగత్ సర్వం ఇతి వేదాన్తడిండిమః॥

కుండలు, గోడలు మొదలైనవన్నీ మట్టి మాత్రమే. అట్లే ప్రపంచమంతా బ్రహ్మమే అనునది వేదాంతభేరీ నినాదము.

- - - --- - - -

20. బ్రహ్మ సత్యం జగన్మిథ్యా జీవో బ్రహ్మైవ నాపరః।
అనేన వేద్యం సచ్ఛాస్త్రం ఇతి వేదాన్తడిండిమః॥

బ్రహ్మమే సత్యము. ప్రపంచము మిథ్య. జీవుడు బ్రహ్మమే. వేరొకటి కాదు. దీని చేతనే మంచి శాస్త్రము తెలుసుకొన దగినది అనునది వేదాంతభేరీ నినాదము.

- - - --- - - -

21\. అన్తర్జ్యోతిః బహిర్జ్యోతిః ప్రత్యగ్జ్యోతిః పరాత్పరః।
జ్యోతిర్జ్యోతిః స్వయంజ్యోతిః ఆత్మజ్యోతిః శివోఽస్మ్యహమ్॥

జ్యోతిర్జ్యోతిః స్వయంజ్యోతిః ఆత్మజ్యోతిః శివోస్మ్యహమ్॥

లోపలి జ్యోతి, బయట ఉన్న జ్యోతి. ప్రత్యక్ జ్యోతి, పరాత్పరుడు, జ్యోతులకే జ్యోతి, స్వయం జ్యోతి, ఆత్మజ్యోతి అగు శివుడను నేనే అగు చున్నాను.

- - - --- - - -

సకృచ్ఛ్రవణమాత్రేణ బ్రహ్మజ్ఞానం యతో భవేత్।
బ్రహ్మజ్ఞానావలీమాలా సర్వేషాం మోక్షసిద్ధయే॥

ఒకసారి వినినంతనే బ్రహ్మజ్ఞానమును కలిగించు బ్రహ్మజ్ఞానావలీమాలా అను కృతిని అందరికీ మోక్షము సిద్ధించుటకై రచించుచున్నాను. -- శ్రీ శంకరాచార్య. --

- - - --- - - -

ఇతి శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యస్య శ్రీ గోవింద భగవత్పూజ్యపాద శిష్యస్య శ్రీమచ్ఛంకర భగవతః కృతౌ "బ్రహ్మజ్ఞానావలీమాలా" సంపూర్ణమ్

॥ ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

- - - --- - - -

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)

Kiron Type Institute